# ఓ ‘కొమ్మ’ కథ

భవానీ ఫణి



**కవిత:** ఓ 'కొమ్మ' కథ

**రచన:** భవానీ ఫణి

*(ఒక బొమ్మ గీసి దానికి కవిత రాయమని కోరగా వచ్చిన కవితల్లో ఎంపికైన కవిత)*

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: మార్చి 2015

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=5179

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

నల్లని నవరత్నాల్ని పొదువుకున్న
కేశాల కిరీటం కింద
మచ్చలన్నీమాపుకుని
మెరుస్తోన్న చంద్రబింబం
ఆ నుదురు

నిప్పుల స్వప్నాల్లో పడి
కాలిపోయిన
నిదుర తోటల వెనుక
చీకటి రంగులో వెలిగేవి
అవి కనుపాపలు

కన్నీటి మబ్బుల్తో గడ్డకట్టిన
కళ్ళ అంచుల అడుగున
బిడియాలు పండక
బీడు పట్టిన తెల్లని మైదానాలు
అవిగో అవి  చెంపలు

నవ్వుల మకరందం మొత్తం తాగేసి
ఎర్రబడ్డ సీతాకోక చిలుక
ఎటో ఎగిరెళ్ళిపోతే
ముడుచుకుపోయిన మందారాలు
అవే ఆ పెదవులు

పిడి విరిగిన కోటేరు చందాన
కొన్ని గీతలేవో చెరిగిపోయినా

సౌందర్యాన్ని సాగు చేయగల
సొగసుల సంపెంగ
అది ఆ నాసిక

మరి ఇంకా, మనసుతో ఉయ్యాలలూగి
తన శరీరాన్ని చెక్కుకు తిన్న
పిశాచ పక్షుల ఉరితీత కోసం
వేళ్ళాడే ఆ బలమైన కొమ్మలు మాత్రం
అవి చెవి కమ్మలు

– భవానీ ఫణి

For Latest Telugu Books - Visit now:
Kinige.com